క్లుప్తంగా

రైతు భరోసా కేంద్రం ప్రారంభం



రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

అనంతగిరి: గిరిజన రైతుల అభ్యున్నతికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండలంలోని బొర్రా పంచాయతీ కేంద్రంలోని రూ.22 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత టీడీపీ ప్రభుత్వం రైతులను విస్మరిస్తే జగనన్న ప్రభుత్వం రైతులకు అండగా నిలిచిందని చెప్పారు. రైతు భరోసా, పంట రుణాలు, రాయితీపై వ్యవసాయ యంత్రాలను అందిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రేగబోయిన స్వామి, ఎంపీటీసీ అరుణ, మితుల, తౌటినాయుడు, జేఏసీ కన్వీనర్ నవీన్, ఉపాధ్యక్షులు గంగులు, డానియేలు తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలల్లో 25శాతం సీట్లు

చింతూరు: విద్యాహక్కు చట్టం కింద పేద విద్యార్థులకు ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలల్లో 25 శాతం సీట్లు ఉచితంగా కేటాయిస్తున్నట్టు మండల విద్యాశాఖాధికారి లక్ష్మీనారాయణ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 25 వరకు షెడ్యూల్‌ను సవరించినట్టు పేర్కొన్నారు. ఏప్రిల్ 1న లాటరీ విధానంలో అర్హులైన విద్యార్థుల తొలి జాబితా విడుదల చేస్తారని, ఏప్రిల్ 10 వరకు విద్యార్థుల అడ్మిషన్లు ఖరారుచేసి 15న రెండో జాబితా ప్రకటిస్తారని ఆయన తెలిపారు. ఏప్రిల్ 16 నుంచి 23 వరకు వివిధ ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలల్లో విద్యార్థుల అడ్మిషన్లను అధికారులు ఖరారు చేస్తారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో సూచించారు.

ఘనంగా పవనగిరి బాలాజీ ఆలయ వార్షికోత్సవం



మూలవిరాట్‌కు పూజలు చేస్తున్న తణుకు వెంకట రామయ్య, భక్తులు

అడ్డతీగల: స్థానిక పవనగిరిలో గల శ్రీదేవీ భూదేవీ సమేత శ్రీ బాలాజీ స్వామి ఆలయం 15వ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. పవనగిరి క్షేత్రం వ్యవస్థాపకులు తణుకు వెంకటరామయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాద వితరణ చేశారు.

తాగునీటి పథకానికి మరమ్మతులు చేయాలి

మారేడుమిల్లి : కుట్రవాడ గ్రామం వద్ద ఉన్న సత్యసాయి మంచినీటి పథకం నుంచి నాలుగు రోజులుగా నీటి సరఫరా నిలిచిపోయిందని, వెంటనే మరమ్మతులు చేయించి సరఫరా పునరుద్ధరించాలని జేసీఎస్ మండల కన్వీనర్ గొర్లె అనిల్ ప్రసాద్ (బాబీ) మంగళవారం ప్రకటనలో కోరారు. కుట్రవాడ సమీపంలోని పాములేరు వాగు వద్ద ఉన్న మూడు మోటార్లు మరమ్మతులకు గురికావడంతో తాగునీటి సరఫరా నిలిచిపోయిందని పేర్కొన్నారు.

టెన్త్ విద్యార్థినులకు అట్టలు, పెన్నుల పంపిణీ



అట్టలు, పెన్నులు పంపిణీ చేస్తున్న జంపరంగి లిల్లీ, తెడబారికి సురేష్

హుకుంపేట: వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సం సందర్భంగా స్థానిక ట్రైబల్ వెల్ఫేర్ ఇంగ్లిష్ మీడియం బాలికల పాఠశాలలో టెన్త్ విద్యార్థినులకు ఎస్టీ కమిషన్ సభ్యురాలు జంపరంగి లిల్లీ, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తెడబారికి సురేష్‌కుమార్ పెన్నులు, అట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏటీడబ్ల్యూవో రజని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ జెండా.. పేదలకు అండ

- ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం
- పలు ప్రాంతాల్లో వితరణ కార్యక్రమాలు

వైఎస్సార్‌సీపీ పేదలు, రైతులు, యువకుల గుండె చప్పుడు నుంచి ఆవిర్భవించిందని, గత 14 ఏళ్ల నుంచి అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉందని పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు తెలిపారు. ముఖ్యంగా పేదల అభ్యున్నతికి కృషి చేస్తోందని వారు చెప్పారు. వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పలు చోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహించారు.



హుకుంపేటలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న అరకు నియోజక వర్గ సమన్వయకర్త రేగం మత్స్యలింగం



చింతపల్లిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

సాక్షి,పాడేరు: సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోనే గిరిజనుల సమగ్ర అభివృద్ధి సాధ్యమైందని వైఎస్సార్‌సీపీ పాడేరు అసెంబ్లీ సమన్వయకర్త మత్స్యరాస విశ్వేశ్వరరాజు అన్నారు. వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని నియోజకవర్గ కేంద్రమైన పాడేరులో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాతబస్టాండ్‌లోని మహానేత డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సొనారి రత్నకుమారి,వైస్ ఎంపీపీ కుంతూరు కనకాలమ్మ,పాడేరు, జి.మాడుగుల మండల అధ్యక్షులు సీదరి రాంబాబు, నుర్మాని మత్స్యకొండంనాయుడు, పాడేరు మార్కెట్ కమిటీ చైర్మన్ కూతంగి సూరిబాబు, డైరెక్టర్ లకే రామసత్యవతి, రాష్ట్ర ఎస్టీసెల్ జోనల్ ఇన్‌చార్జి కిముడు విశ్వ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిల్లు కోటిబాబు, పార్టీ జిల్లా పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షుడు గబ్బాడ చిట్టిబాబు, జిల్లా వ్యవసాయ మండలి అధ్యక్షురాలు సరస్వతి, మాజీ ఎంపీపీ ఎస్.వి.వి.రమణమూర్తి, ఎంపీటీసీలు నరసింహమూర్తి, రామకృష్ణపాత్రుడు, సన్యాసిరావు, సర్పంచ్‌లు వనుగు బసవన్నదొర,వంతాల రాంబాబు,కిముడు రాంబాబు,నీలకంఠం,సన్నిబాబు,లక్ష్మణరావు,పార్టీ నాయకులు మోదబాబురావు, నరేష్, రాజారావు,లకే రత్నాబాయి, కొండబాబు పాల్గొన్నారు.

అరకులోయటౌన్: వైఎస్సార్‌సీపీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయ కర్త రేగం మత్స్యలింగం, అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గం పరిశీలకురాలు శోభ హైమావతి తదితరులు ఇక్కడ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్‌చేసి పార్టీ ఆవిర్భావదినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శోభ హైమావతి,అరకు అసెంబ్లీ సమన్వయ కర్త రేగం మత్స్యలింగం మాట్లాడుతూ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు. అనంతరం చేపల మార్కెట్ సమీపంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అరకు ఏరియా ఆస్పత్రిలో రోగులకు పళ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ శెట్టి రోషిణి, ఎంపీపీ ఆర్.ఉషారాణి, ఎంపీటీసీ ఆనంద్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్, మాజీ ఎంపీపీ అరుణ కుమారి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజరమేష్, వైస్ ఎంపీపీ రామన్న, నాయకులు శెట్టి అప్పాలు, వెంకటరావు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: వైఎస్సార్‌సీపీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయ కర్త రేగం మత్స్యలింగం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మోదకొండమ్మ ఆలయం నుంచి సూకురు వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అరకు అసెంబ్లీ పరిశీలకులు శోభ హైమవతి, మండల అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు,స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ శోభ సోమేశ్వరి, వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి నాగభూషణం, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి సింహాచలం, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు ఒంటుబు సామ్యేల్, జేసీఎస్ మండల ఇన్‌చార్జి కె.రామకృష్ణ, మాజీ వైస్‌ఎంపీపీ రవిప్రసాద్,సర్పంచ్ వెంకటపూర్ణిమ, ఎంపీటీసీ సుశీల పాల్గొన్నారు.

అరకులోయ రూరల్: మండలంలోని సిర్గం పంచాయతీ కోడిపుంజువలస గ్రామంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు పాంగి చిన్నారావు ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజాశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ సీనియర్ నాయకులు అశోక్‌కుమార్, ప్రకాష్, ప్రసాద్, సుందర్‌రావు పాల్గొన్నారు.

చింతూరు: వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక మెయిన్‌రోడ్ సెంటర్లో గల దివంగత వైఎస్సార్ విగ్రహానికి నాయకులు పూలమాలల వేసి నివాళులర్పించారు. ఎంపీపీ సవలం అమల, వైస్ ఎంపీపీ మేడేపల్లి సుధాకర్, ఎంపీటీసీ సభ్యురాలు మడివి గౌరమ్మ, సర్పంచ్ కారం కన్నారావు, జేసీఎస్ మండల కన్వీనర్ కోట్ల కృష్ణ, నాయకులు రాంప్రసాద్, ప్రవీణ్, మురళి, సీతారామయ్య, లక్ష్మణ్, సాయిబాబు, జిత్రియా, ఫయాజ్ పాల్గొన్నారు.

కూనవరం: వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక పాత బస్టాండ్ సెంటర్‌లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద పార్టీ జెండాను ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ గుజ్జా విజయ ఆవిష్కరించి, కేక్ కట్ చేసి, ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా పలువురికి స్వీట్లు, పండ్లు, పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఆలూరి కోటేశ్వరరావు, మేరుకులం కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దీకొండ గంగాధర్‌రావు, మాజీ వైఎస్ ఎంపీపీ గుజ్జా బాబు,ఎంపీటీసీ కొమ్మాని అనంత లక్ష్మి, సొసైటీ అధ్యక్షుడు నోముల కొండలరావు, చినార్కూరు సర్పంచ్ సున్నం అభిరామ్, రైతునాయకులు అరవా దివాకర్, మండల కార్యదర్శి భరతమూర్తి, మహిళా ఉపాధ్యక్షురాలు కొమ్మాని సునీత, నాయకులు కొమ్మాని మోహన్‌రావు, సూరం సాయి, కె.వీర్రాజు, సీహెచ్ లక్ష్మణ్, వెంకట్రావ్, వీర బాబు, జి.రమేష్, ఎం.వి.వి రాజు, వెంకన్న, మున్నాఫ్ పాల్గొన్నారు.

మారేడుమిల్లి : స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మండల కన్వీనర్ సత్తి సత్యనారాయణ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ గొర్లె అనిల్ ప్రసాద్ (బాబీ), మండల కార్యదర్శి బొడ్డేటి గంగరాజు, కో-ఆప్షన్ సభ్యుడు గురుకు ధర్మరాజు, యూత్ సభ్యులు బలుసుమిల్లి సురేష్, కాసగానీ సూర్యగౌడ్, టేకుమూడి సత్యనారాయణ, బొండ్ల సత్తిబాబు, గడుతూరి కిషోర్ కుమార్, ఎస్ బాబ్జి తదితరులు పాల్గొన్నారు.



చింతూరులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కూనవరంలో కేక్ కట్‌చేస్తున్న నాయకులు



వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న పాడేరు సమన్వయకర్త మత్స్యరాస విశ్వేశ్వరరాజు



రంపచోడవరంలో కేక్ కట్‌చేస్తున్న నాయకులు



ఇందుకూరుపేటలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



పెదబయలు కూడలిలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న మండల అధ్యక్షుడు ఆనందరావు



డుంబ్రిగుడలో కేక్‌కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

చింతపల్లిరూరల్: మండల కేంద్రం చింతపల్లిలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం ఎంపీపీ అనూషదేవి, సర్పంచ్ దురియా పుష్పలత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్‌చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు మోరి రవి, ఎంపీటీసీ ధారలక్ష్మి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సభ్యులు మీరా, కో-ఆప్షన్ సభ్యులు నాజర్‌వలీ,ఎస్సీ మహిళ అధ్యక్షురాలు సోమరాజు, నాయకులు శ్రీరాములు,కరుణనిధి, రాజారావు,యోసేఫ్ గోపాల్, దారబాబు, శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌పురం: రేఖపల్లిలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రేఖపల్లి జంక్షన్‌లో గల వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమా ల వేసి నివాళి అర్పించారు. పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాచర్ల గంగులు, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ బొడ్డు సత్యనారాయణ, ఎస్సీ,ఎస్టీ మానటరింగ్‌కమిటీ సభ్యుడు చిక్కాల బాలు,ఎంపీటీసీ బంధం విజయలక్ష్మి, సర్పంచ్ పిట్టా రామారావు,నాయకులు మామిడి రాజు, కాపారపు ఉమామహేశ్వరరావు, మాచర్లవెంగళరావు,మామిడి బా లాజీ,చీమల కాంతారావు, మోడెంనరేష్,ముత్యాల జయరాజ్,ఉపసర్పంచ్ రాము,వడ్డానపు చినరాజారా వు,చిరంజీవి,పట్లె సీతయ్య,మోడెంరాజేష్ పాల్గొన్నారు.

గంగవరం: మండలంలోని వైఎస్సార్‌సీపీ14వ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ మండల కన్వీనర్ అప్పలరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పలు గ్రామాల్లో స్వీట్లు పంపిణీ చేశారు.

రాజవొమ్మంగి: స్థానిక గాంధీబొమ్మ సెంటర్లో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు శింగిరెడ్డి రామకృష్ణ , పార్టీ నాయకులు చీడిపల్లి శాంతకుమారి, నాగులాపల్లి కుశరాజు, నాయకులు అప్పాని సత్తిబాబు, కనిగిరి వీరబాబు, గండేపల్లి రాంబాబు పాల్గొన్నారు.

వై.రామవరం: మండలంలోని చవిటిదిబ్బలు గ్రామంలో వైఎస్సార్ మండల కన్వీనర్ మామిడి అప్పారావు అధ్యక్షతన వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీటీసీ వీరమళ్ళ సుబ్బలక్ష్మి, సర్పంచ్ బచ్చలి చిన్నమ్ములు, మండల సచివాలయాల కన్వీనర్ కరణం కనకరాజు, నాయకులు బచ్చలి రమేష్, వడ్లమూరి సత్తిబాబు, బలిరెడ్డి నూకరాజు, పల్లాల తమ్మిరెడ్డి, గేదెల అబ్బాయిరెడ్డి, మద్దికొండ భారతిబాబు, దాగేరి గంగరాజు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ(అరకులోయటౌన్): మండల కేంద్రం డుంబ్రిగుడలో జెడ్పీటీసీ చటారి జానకమ్మ, ఎంపీపీ బాక ఈశ్వరి ఆధ్వర్యంలో కేక్‌కట్‌చేసి సంబరాలు నిర్వహించారు. ఎంపీటీసీ జమ్మి, వైస్ ఎంపీపీలు ఆనంద్, లలిత, పార్టీ మండల అధ్యక్షుడు చిక్కుడు మల్లేశ్వరరావు, పీఏసీఎస్ చైర్మన్ సద్దు, సర్పంచ్ గుమ్మ నగేష్, పార్టీ నాయకులు శ్రీరాములు, శెట్టి గోపాల్, సింహాచలం,వంతాల సద్దు, మధు, వి.వరహాలు పాల్గొన్నారు.

పెదబయలు: వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాలర్పించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వంతాల ఆనందరావు, ఎంపీపీ బొండా వరహాలమ్మ,జెడ్పీటీసీ కూడ బొంజుబాబు,వైస్ ఎంపీపీ కొర్రా రాజుబాబు,మాజీ ఎంపీపీ జర్సింగి సూర్యనారాయణ, సల్లంగి ఉమామహేశ్వరరావు,మాజీ జెడ్పీటీసీ జర్సింగి గంగాభవాని,మండల నాయకులు సండడి కొండబాబు,గంపరాయి సూరయ్య,పాంగి సింహాచలం,అప్పారావు,లక్ష్మణరావు,ధనలక్ష్మి,నాగరాజు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండల కేంద్రంలో జీకే వీధిలో వైఎస్సార్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్‌రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఎంపీపీ బోయినకుమారి, మండల అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైస్ ఎంపీపీలు ఆనంద్, దేముడు, ఎంపీటీసీలు కృష్ణమూర్తి,నాగమణి,కాసులమ్మ,సర్పంచ్‌సుభద్ర, పీఏసీఎస్ అధ్యక్షుడు అరుణ్‌వెంకట్ పాల్గొన్నారు.

రంపచోడవరం: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఎంపీపీ బందం శ్రీదేవి, జెడ్పీటీసీ పండా వెంకటలక్ష్మి, సర్పంచ్ మంగా బొజ్జయ్య, ఎంపీటీసీలు ఉలవల లక్ష్మి, సాయిబాబాదొర, కోఆప్షన్ మెంబరు షేక్‌వలీ, కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ లాలీ, ఉప సర్పంచ్ వీఎం కన్నబాబు, సచివాలయ కన్వీనర్ పండా రామకృష్ణదొర తదితరులు పాల్గొన్నారు.ఇందుకూరుపేటలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కుంజం మురళి, కందుల బాబ్జి, కట్టా సత్యనారాయణ, సిరసం పెద్దబ్బాయి దొర, చిన్ని తదితరులు పాల్గొన్నారు



మారేడుమిల్లిలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న కన్వీనర్ సత్యనారాయణ రెడ్డి



గూడెంకొత్తవీధిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



రేఖపల్లిలో జెండా ఆవిష్కరిస్తున్న మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు



రాజవొమ్మంగిలో రాజశేఖరెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



చవిటిదిబ్బలులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ఇళ్ల పట్టాల పంపిణీ



జర్జులలో ఇళ్ల పట్టాలను పంపిణీ సర్పంచ్ పోర్తిమ్మ



ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ జానకమ్మ, ఎంపీపీ ఈశ్వరి

ముంచంగిపుట్టు: పేదల ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమని జర్జుల పంచాయతీ సర్పంచ్ డి.పోర్తిమ్మ అన్నారు. జర్జులలో మంగళవారం 18 మందికి ఆమె ఇళ్ల పట్టాలను పంపిణీ చేసి, మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల నేతలు పద్మారావు, జోగారావు, సచివాలయ సిబ్బంది సూర్యప్రకాశ్,బుజ్జిబాబు,బుచ్చిరాజు,దాలిమ్మలు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ(అరకులోయటౌన్): డుంబ్రిగుడ మండలం అరకు సచివాలయం పరిధిలోని 40 మందికి జగనన్న ఇళ్ల పట్టాలను జెడ్పీటీసీ చటారి జానకమ్మ, ఎంపీపీ బాక ఈశ్వరి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అరకు సర్పంచ్ శారద, ఎంపీటీసీ వరహాలమ్మ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్నను గెలిపించుకోవడానికి మేము సిద్ధం

చింతపల్లిరూరల్: వచ్చే ఎన్నికల్లో జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలుపించుకోవడానికి మేము అంతా సిద్ధం అని కిటుముల సర్పంచ్ రమణమ్మ అన్నారు. మండలంలో కిటుముల పంచాయతీ బౌడ గ్రామంలో మేము సిద్ధం, మా బూత్ సిద్ధం అనే కార్యక్రమాన్ని గ్రామస్తులతో కలిసి మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పేద,బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందాలంటే మళ్లీ జగన్‌మోహన్ రెడ్డే ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ సన్యాసిరావు పాల్గొన్నారు.



బౌద గ్రామంలో జై జగన్ అంటూ నినాదాలు చేస్తున్న నాయకులు, గ్రామస్తులు

పోషణ్ పక్వాడాపై అవగాహన



రాజవొమ్మంగిలో నిర్వహిస్తున్న పోషణ్ పక్వాడా అవగాహన ర్యాలీ

రాజవొమ్మంగి : స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో మంగళవారం సీడీపీవో దేవమణి పోషణ్ పక్వాడాపై అవగాహన కల్పించారు. చిరుధాన్యాల ఉపయోగం, పోషకాహార ఆవశ్యకత తదితర అంశాలపై అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచనలు చేశారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీ 23వ తేదీ వరకు ప్రతి గ్రామంలో, ప్రతి అంగన్‌వాడీ కేంద్రం ద్వారా తల్లులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు.

అనాథ చిన్నారులకు రాత్రి భోజనం



చిన్నారులకు భోజనం వడ్డిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సాక్షి,పాడేరు: స్థానిక నవజీవన్ అనాథ ఆశ్రమం చిన్నారులకు సమన్వయ కర్త విశ్వేశ్వరరాజు ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి భోజనం, స్నానం సబ్బులు అందజేశారు. జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి సీదరి మంగ్లన్నదొర, మండల పార్టీ అధ్యక్షుడు సీదరి రాంబాబు, ఎస్టీసెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిల్లు కోటిబాబు, ఎంపీటీసీ రామకృష్ణపాత్రుడు, సర్పంచ్‌లు వంతాల రాంబాబు, సోమెలి లక్ష్మణరావు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షకు విశేష స్పందన



చికిలింతలో సిబ్బందితో సమావేశమైన మెడికల్ ఆఫీసర్లు



మాట్లాడుతున్న వైద్యాధికారి నాగప్రత్యూష

రాజవొమ్మంగి: చికిలింత గ్రామంలో మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ఎంపీపీ పాఠశాలలో జరిగిన ఈ శిబిరంలో 182 మందికి వైద్య పరీక్షలు జరిపి, ఉచితంగా మందులు అందజేసినట్టు మెడికల్ ఆఫీసర్ యామినిప్రియ తెలిపారు. ఏడుగురు గర్భిణులు, ఎనిమిది మంది బాలింతలకు డాక్టర్ జీవన్ చికిత్స అందజేసినట్టు చెప్పారు. సీహెచ్‌వో మురళీకుమారి, ఎంపీహెచ్ఈవో లక్ష్మణరావు, సూపర్‌వైజర్ రమణ, ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు పాల్గొన్నారు. అంతకు ముందు వైద్యసిబ్బందితో సమావేశం నిర్వహించారు.

263 మందికి వైద్య పరీక్షలు

అడ్డతీగల: ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎల్లవరం పీహెచ్‌సీ వైద్యాధికారి పి.నాగప్రత్యూష అన్నారు. కోనలోవలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించి, 263 మందికి వైద్య పరీక్షలుచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వైద్యులు పి.వెంకటేశ్వరరావు, శివారెడ్డి, పి.సత్యనారాయణరాజు,వెంకటరావు, కోనలోవ సర్పంచ్ భూముల అర్జమ్మ పాల్గొన్నారు.

బోరు పనులు ప్రారంభం



చెరువీధిలో బోరు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ కృష్ణవంశీ

గూడెంకొత్తవీధి: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం తాగునీటి సౌకర్యం కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని పెదవలస సర్పంచ్ కృష్ణవంశీ అన్నారు. రంపులలోని చెరువీధిలో బోరు నిర్మాణ పనులను ఆయన మంగళవారం ప్రారంభించి, మాట్లాడారు. ఏఎంసీ మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ మూర్తి, సచివాలయ కన్వీనర్ రామారావు, వార్డు సభ్యులు సత్తిబాబు, బాలయ్య, బాబూరావు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



విద్యార్థులకు పతకాలు, సర్టిఫికెట్లు అందజేస్తున్న పిన్సిపాల్ శ్రీనివాస్ పాత్రుడు

చింతపల్లిరూరల్: విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ పాత్రుడు అన్నారు. స్థానిక డిగ్రీ కళాశాల ఆవరణంలో నిర్వహించిన స్పోర్ట్స్‌మీట్‌లో వాలీబాల్,త్రోబాల్ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ఆయన మంగళవారం సర్టిఫికెట్లు, పతకాలు అందజేసి, మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమణ, సిబ్బంది జగత్‌రాయ్, పావని,రవీంద్రనాయక్,జయ,సంతోష్, పీడీ శివరాంకుమార్ పాల్గొన్నారు.